# S.S.C. PUBLIC EXAMINATIONS, MARCH-2019
## PRINCIPLES OF VALUATION
FIRST LANGUAGE, TELUGU PAPER - I

## ప్రథమ భాష : తెలుగు పేపర్ - I

**సాధారణ సూచనలు:**

1. అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.
2. కరెక్ట్ ఆన్సర్‌ను (✔) తోను, కానిచో (✗) తోను చూపవలెను.
3. విద్యార్థి స్థాయిని బట్టి సమాధానమునకు మార్కులు వేయవలెను.
4. సమాధానం విషయానుగుణంగా ఉంటే కనిష్టంగా సగం కంటే ఎక్కువ మార్కులనివ్వాలి.
5. 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.
6. విద్యార్థి రాసిన అంశాలలో ప్రతిపదార్థము, పద్యపూరణ-భావం, లఘురూప, వ్యాసరూప సమాధానాలలో అక్షర దోషాలకు 1/8 మార్కు చొప్పున గరిష్టంగా ఒక్కొక్క విభాగానికి 1 మార్కు చొప్పున తగ్గించాలి.
7. ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.
8. కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో '0' (సున్న) లేదా (Zero) అని వ్రాయవలెను.
9. అధికముగా (Extra) వ్రాసిన సమాధానములను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి "అధికము" (Extra) అని వ్రాయవలెను.
10. అసంగతము, అప్రస్తుతము, అధికము (Extra) అయిన సమాధానము దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.
11. పేజీవారీ, మార్కులను కుండలీకరణ (round) చేయవలెను మార్కులు లేనిచో "NIL" అని వ్రాయవలెను.
12. పేజీవారీ, ప్రశ్నవారీ మార్కుల సమానతను పరిశీలించిన తరువాతనే, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో (In words) వ్రాయవలెను.
13. ఉత్తీర్ణత (Pass)కు దగ్గరగా నున్న విద్యార్థి సమాధాన పత్రమును మరొకమారు పరిశీలించి విద్యార్థికి న్యాయము (Justice) జరుగునట్లు చూడవలెను.

.....

# పార్టు - ఎ

**I. అవగాహన - ప్రతిస్పందన** **(12 మా)**

**1. ఏదేని ఒక పద్యానికి ప్రతి పదార్థము వ్రాయుము.** **4 మా**

1. అన్వయ క్రమాన్ని పాటించినచో 1 మా
2. పదాలు - అర్థాలు 3 మా

} **4 మార్కులు**

**(అ)** అనవుడు నల్ల నవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థుని కృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁగామధేనువుం
బని గొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్.

| | | |
|---|---|---|
| అనవుడు | = | అని వేదవ్యాసుడు పలుకగానే |
| కమల + ఆనన | = | కమలం వంటి ముఖంగల ఆ ముత్తైదువ |
| అల్లనవ్వి | = | చిన్నగా నవ్వి |
| ఇట్లు + అను | = | ఇలా అన్నది |
| లెస్స + కాక | = | మేలు కలుగుగాక |
| ఓ మునివర | = | ఓ మునిశ్రేష్ఠుడా ! |
| నీవు | = | నీవు |
| శిష్యగణమున్ + కొని | = | శిష్య సమూహాన్ని వెంటబెట్టుకొని |
| చయ్యన | = | వెంటనే |

| | | |
|---|---|---|
| రమ్ము | = | రమ్ము/రా |
| విశ్వనాథుని | = | కాశీ విశ్వనాథుని యొక్క |
| కృపపేర్మిన్ | = | దయాతిశయము చేత |
| అతిథులు | = | అతిథులు |
| ఎందఱు | = | ఎంతమంది |
| చనుదెంచినన్ | = | వచ్చినప్పటికీ |
| కామధేనువున్ | = | కామధేనువును |
| పని + కొనున్ + అట్లు | = | పొందినట్లుగా |
| అపారములు + ఐన | = | అంతులేనివైన/లెక్కలేనన్ని |
| అభీప్సిత + అన్నముల్ | = | కోరినటువంటి ఆహారపదార్థాలను |
| పెట్టుదున్ | = | పెడతాను |

**(లేదా)**

సురుచిర తారకాసుమశోభి నభోంగణ భూమిఁగాలమ

న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతి కోటి ముందటన్

సరసముగా నటింపఁగ నిశాసతికెత్తిన క్రొత్తతోఁపుఁబెం

దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్

| | | |
|---|---|---|
| సురుచిర | = | చాలా అందమైన |
| తారకా | = | చుక్కలు అనే |
| కుసుమ | = | పూలచేత |

| | | |
|---|---|---|
| శోభి | = | మనోజ్ఞమైనదైన |
| నభః | = | ఆకాశమనే |
| అంగణభూమిన్ | = | రంగస్థలం (వేదిక)పైన |
| కాలము + అను | = | కాలం అనే |
| గరువపు | = | గొప్పనైన |
| సూత్రధారి | = | సూత్రధారి (దర్శకుడు) |
| జతనంబున | = | ప్రయత్నపూర్వకంగా |
| దిక్పతికోటి | = | దిక్పాలకుల సమూహం |
| ముందటన్ | = | ఎదుట |
| సరసము + కాన్ | = | చక్కగా (యుక్తంగా) |
| నటింపగ | = | నాట్యం చేయడానికి సిద్ధపడిన |
| నిశాసతికిన్ | = | రాత్రి అనే స్త్రీకి |
| ఎత్తిన | = | నిలిపిన (పట్టిన) |
| క్రొత్త | = | కొత్తదైన |
| తోపున | = | ఎర్రని |
| పెను + తెర | = | పెద్ద తెర |
| అనన్ | = | అన్నట్లుగా |
| పశ్చిమ దిక్ + తటంబునన్ | = | పడమటి దిక్కున |
| సాంధ్య | = | సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు) |
| నవదీధితి | = | కొత్త వెలుగు |
| ఒప్పెన్ | = | ప్రకాశించింది. |

**2.** **ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి భావాన్ని రాయండి. 1 ×4 = 4 మా**

| | | |
|---|---|---|
| **పాదభంగం లేకుండా పూరిస్తే** | **2 మా॥** | **4 మార్కులు** |
| **భావం సరిగ్గా రాస్తే** | **2 మా॥** | |

**(ఆ)** అనల జ్యోతుల నీ పతివ్రతలఁ.......................................

......................................... దుశ్చారిత్రముల్ సాగునే ?

మ॥ అనల జ్యోతుల నీ పతివ్రతలఁబాపాచారులై డాయు భూ

జనులెల్లన్ నిజసంపదల్ దొఱఁగి యస్తధ్వస్తులై పోరె ? వి

త్తనమే నిల్చునె ? మున్నెఱుంగమె పులస్త్య బ్రహ్మసంతాన ? మో

జననీ ! హైందవ భూమి నీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే ?

**భావం:** ఓ తల్లీ ! అగ్నిజ్వాలలవంటి ఈ పతివ్రతల పట్ల అపచారం చేసేవారు తమ సంపదలు కోల్పోయి నాశనమైపోరా ? అసలు వంశం నిలుస్తుందా ? పులస్త్య బ్రహ్మ సంతానమైన రావణాసురుని పతనం గురించి మనకు తెలియదా ? భారతభూమిపై ఇటువంటి దుశ్చర్యలు సాగుతాయా ? సాగవు.

**(లేదా)**

నీరము తప్తలోహమున నిల్చి.........................................................

.................................................. మధ్యమ నుత్తము గొల్చువారికిన్.

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా

నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా

నీరమె శుక్తిలోఁబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్

బౌరుష వృత్తులిట్లధము మధ్యము నుత్తము గొల్చువారికిన్

**భావం:-** కాలిన ఇనుము మీద నీళ్లుపడితే ఆవిరైపోతాయి. ఆ నీళ్లే తామరాకుపైన పడితే ముత్యాల్లా కనిపిస్తాయి. ఆ నీళ్లే ముత్యపు చిప్పలలో పడితే మణుల్లా (ముత్యాల్లా) మారతాయి. అలాగే మనిషి అధములను చేరితే అధముడౌతాడు. మధ్యములను చేరితే మధ్యముడౌతాడు. ఉత్తములను చేరితే ఉత్తముడౌతాడు.

(ఇ) **ఇచ్చిన గద్యభాగాన్ని చదివి, నాలుగు ప్రశ్నలకు అనుగుణమైన సమాధానాలు వ్రాసిన ఒక్కోదానికి ఒక్కో మార్కు ఇవ్వవలెను.** **4 × 1 = 4 మా**

3. నాగార్జునుడికి, యజ్ఞశ్రీ శాతకర్ణికి గల స్నేహబంధానికి ఆనవాళ్ళు సుహృల్లేఖ, రత్నావళి గ్రంథాలు.

4. శ్రీపర్వత విద్యాపీఠంలో ధర్మశాస్త్రము, రాజనీతి, సాహిత్యము, వైద్యము, రస, రసాయన, వృక్ష, లోహ శాస్త్రములు బోధనాంశాలుగా ఉండేవి.

5. చైనా యాత్రికుడు హ్యూయన్‌త్సాంగ్ రచనల వలన మనకు శ్రీ పర్వత విద్యాపీఠం గురించిన ఎన్నో విషయాలు తెలిసాయి.

6. ఇచ్చిన పేరా ఆధారంగా సరైన ప్రశ్న తయారుచేసిన ఒక మార్కును ఇవ్వవలెను.

**II. వ్యక్తీకరణ-సృజనాత్మకత** **18 మా.**

(ఈ) **ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయాలి.**

**సూచన : 7 నుండి 10 ప్రశ్నల వరకు సంబంధిత అంశములు ఏవి వ్రాసిననూ మార్కులు ఇవ్వవలెను.**

**4 × 2 = 8 మా.**

| | | |
|---|---|---|
| విషయమునకు | 1మా॥ | **2 మార్కులు** |
| వాక్య నిర్మాణమునకు | 1మా॥ | |

**7. చంద్రోదయాన్ని అత్యంత మనోహరంగా వర్ణించిన "వెన్నెల" పాఠ్యభాగ 'కవి పరిచయం' వ్రాయండి.**

**గమనిక :** రచయిత పేరు తప్పనిసరిగా రాయాలి.

జ. 1. కవి, కాలము : ఎఱ్ఱన, 14వ శతాబ్దము. అద్దంకిని రాజధానికి చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థానకవి.

2. రచనలు : నృసింహ పురాణము, రామాయణము, హరివంశము మొ॥నవి

3. బిరుదు : ప్రబంధ పరమేశ్వరుడు, శంభుదాసుడు.

4. ఎర్రన రచనలలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తదనంతర కాలంలోని కవుల వర్ణనకు ఎర్రన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.

**8. ఒక పుస్తకం యొక్క తాత్త్వికతను, అంతస్సారాన్ని తెలియజేసేదాన్ని 'ముందుమాట' లేదా పీఠిక అంటారు గదా ! 'పీఠిక' ప్రక్రియ గురించి వ్రాయండి.**

జ. ఒక గ్రంథాన్ని, ఆ గ్రంథ నేపథ్యాన్ని, లక్ష్యాలను పరిచయం చేస్తూ ఆ గ్రంథ రచయిత గాని, వేరే రచయిత, విమర్శకుడుగాని రాసే పరిశీలనాత్మక పరిచయ వాక్యాలను పీఠిక అంటారు.

దీనికి ముందుమాట, ప్రస్తావన, తొలిపలుకు, మున్నుడి, ఆముఖం మొదలైన పేర్లు చాలా కలవు. పీఠిక వలన పుస్తకాన్ని చదవాలనే ఆసక్తి పెరుగుతుంది. మంచి పుస్తకాన్ని ఎలా ఎంపిక చేసుకోవాలో తెలుస్తుంది.

**9. "కష్టం ఒకళ్ళది, ఫలితం మరొకళ్ళది" అనడంలో రచయిత ఉద్దేశ్యమేమిటి ?**

జ. రైతులు కష్టపడుతుంటే, ఇనాందారులు ఫలితం దోచుకుంటున్నారనేది రచయిత అభిప్రాయం. రాత్రింబవళ్ళు కష్టపడిన రైతుకు తగిన ఫలితం లభించడం లేదని, శ్రమదోపిడీ జరుగుతున్నదనే ఉద్దేశంతో రచయితపై మాటలన్నాడు. అది నిజం కూడా !

రైతుల కష్టాలను ఇనాందారులు గుర్తించడం లేదు. వారు పస్తులుంటున్నా పట్టించుకోకుండా, వారి కష్టఫలాన్ని బ్యాంకులలోను, ఇనుపపెట్టెలలోనూ, దాచుకొని సకల సుఖాలు అనుభవిస్తున్నారు అనేది రచయిత యొక్క మాటల వెనుక గల ప్రధాన ఉద్దేశం.

**10. ఒక వ్యక్తి చేయకూడని పనులుగా బద్దెన కవి వేటిని పేర్కొన్నాడో తెలపండి.**

జ. చేయకూడని పనులుగా సుమతీ శతక కర్త బద్దెన కవి పేర్కొన్న అంశాలు :

1. వరద వస్తే మునిగిపోయే పొలాన్ని దున్నకూడదు.

2. కరువు వస్తే బంధువుల ఇండ్లకు వెళ్ళకూడదు.

3. తన రహస్యాన్ని పరాయివారికి, అంటే శత్రువులకు, చెప్పకూడదు.

4. పిరికివానికి సేనానాయకత్వం ఇవ్వకూడదు.

**(ఉ) క్రింది ప్రశ్నలకు 10 లేదా 12 వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. 2 × 5 = 10 మా**

**సూచన:- (11, 12 ప్రశ్నలకు) ఇచ్చిన అంశముల వంటివి ఏవి వ్రాసిననూ క్రింద పేర్కొన్న విధంగా మార్కులు ఇవ్వవలెను.**

| | | |
|---|---|---|
| విషయమునకు | 3 మా॥ | **5 మా** |
| వాక్య నిర్మాణక్రమమునకు | 1 మా॥ | |
| పదజాలమునకు | 1 మా॥ | |

**11. సీతాన్వేషణ నిమిత్తం హనుమంతుడు చేసిన "సముద్ర లంఘనాన్ని" కవి అయ్యలరాజు రామభద్రుడెలా వర్ణించాడో తెలుపండి.**

జ. సీతాన్వేషణ నిమిత్తం హనుమంతుడు చేసిన "సముద్ర లంఘనాన్ని" కవి అయ్యలరాజు రామభద్రుడు రూపక, ఉపమ, ఉత్ప్రేక్ష, స్వభావోక్తి అలంకారాలను జోడిస్తూ మనోహరంగా వర్ణించాడు.

1. హనుమంతుడు "సముద్ర లంఘనం" కోసం మహేంద్రగిరికి చేరుకొనేటపుడు ప్రదర్శించిన శక్తియుక్తులను, జరిగిన పరిణామాలను కవి కళ్ళకు కట్టినట్లు వర్ణించాడు.

2. హనుమంతుడు సముద్రంవైపు తేరిపార చూచి, చెవులు రిక్కించి, వంగి, కదులుతున్న చేతులను నడుముకు ఆనించి, తోకను ఆకాశానికి పెంచి, పాదాలను దగ్గరగా చేర్చి, గట్టిగా గాలిని పీల్చి ఒక్కసారిగా ఆ మహేంద్రగిరిని అణగదొక్కుతూ పైకి కుప్పించి ఎగిరినట్లుగా కవి సహజసిద్ధంగా వర్ణించాడు.

3. ఆంజనేయుడు ఆ విధంగా కొండను అణగద్రొక్కి, ఆకాశంలోకి ఎగిరినపుడు, అతడు ఎగిరినట్లుగాక ఒక పర్వతం ఎగిరినట్లుగా, దూరం నుండి చూసేవారికి అనిపించిందని కవి వర్ణించాడు.

4. కొండ అనే విల్లు నుండి వెలువడిన హనుమంతుడు అనే బాణం, గొప్ప ధ్వనితో, దేవతల యొక్క గరుత్మంతుని యొక్క, చూపులకు అందనంత వేగంగా, రాక్షసుల నగరమైన లంకవైపు దూసుకువెళ్ళినట్లుగా కవి వర్ణించాడు.

5. వాయుపుత్రుడు అయిన హనుమంతుడు తోకతో ఎగరడం చూచిన దేవతలు, "సూర్యుడు చాలా వేగంగా పెద్దకాడి ఉన్న తన రథాన్ని నడిపిస్తూ ఇటు వచ్చాడేమో" అనుకొన్నారని, ఉత్ప్రేక్ష జోడిస్తూ కవి వర్ణించాడు. వాయుసుతుని పిక్కల నుండి వెలువడిన గాలి, పాతాళంలోనికి ప్రవేశించి, ఆహారం వచ్చిందేమోనన్న ఆశను పాములకు కల్పించినట్లుగా కవి వర్ణించాడు.

అలా అందరూ ఆశ్చర్యపడేలా హనుమంతుడు "సముద్ర లంఘనం" గావించి త్రికూట పర్వతం మీద వాలాడని కవి వర్ణించాడు.

**గమనిక: ఇటువంటి అంశాలు ఏవి వ్రాసినా మార్కులు ఇవ్వవలయును.**

**(లేదా)**

**మానవ మహాప్రస్థానంలో అతనితో పెనవేసుకొనిపోయిన అంశాలేవి ? వాటిని కవి ఎలా స్మరించుకొన్నాడో వివరించండి.**

జ. మనిషి కళ్ళు తెరవగానే ప్రకృతి అందాలను చూచి పరవశించాడు. ప్రకృతిని తన కనుసన్నలలో ఉంచేందుకు ప్రయత్నించాడు. రంగులను, ధ్వనులను అనుకరించాడు. ప్రకృతితో మమేకమయ్యాడు.

చిత్రలేఖనం, గానం, నృత్యం మొదలైనవాటిని ఆరాధిస్తూ వాటిలో నైపుణ్యాన్ని సంపాదించాడు. తనను తాను మైమరచిపోయి పాటలు పాడుతూ, ఆడుతూ, ఆనందడోలికలలో తేలిపోయాడు. ఇలా తన ప్రస్థానంలో కళలను అంతర్భాగం చేసుకొన్నాడు.

చక్రాన్ని, లిపిని, కనుగొని తన ప్రస్థానంలో విజ్ఞానంవైపు అడుగులువేశాడు. చక్రం మానవ చలనానికి దోహదపడగా లిపి భావ సంచలనానికి దోహదపడింది. వాటి సహాయంతో మానవుడు

రాతియుగపు చీకటిని చీల్చుకొంటూ నవీన విజ్ఞానంవైపు ప్రస్థానం సాగించాడు. నిప్పును కనుగొనడం, వ్యవసాయం ప్రారంభించడం, కళలను ఆవిష్కరించడం మొదలైవన్నీ అతని ప్రస్థానంలోని గొప్ప సంఘటనలు.

ఇలా కవితలూ, కళలూ, విజ్ఞానం, ప్రజ్ఞానం అతని జీవితంతో పెనవేసుకొనిపోయి ఆదిమ దశ నుండి ఆధునిక దశ వరకు సాగిన అతని ప్రస్థానాన్ని అపురూపంగా మార్చాయి.

మానవ ప్రస్థానాన్ని సునిశితంగా పరిశీలించిన కవి ప్రతి అంశమూ అపురూపమైనదిగా తెలుసుకొని ఆశ్చర్యపోయాడు. మానవ ప్రస్థానంలో పెనవేసుకొన్న కళల, శాస్త్రాల గొప్పతనాన్ని స్మరించుకొన్నాడు.

**గమనిక: ఇలాంటి అంశాలు ఏవి వ్రాసిననూ మార్కులు ఇవ్వవలయును.**

**12. "సజ్జన సాంగత్యము" లభించి ధన్యుడైన హిరణ్యకుని వృత్తాంతాన్ని మీ సొంతమాటల్లో రాయండి.**

జ. 1. చంపకవతి పట్టణంలో చాలామంది సన్యాసులు నివసించేవారు. వారిలో చూడాకర్ణుడొకడు. అతని కుటీరంలో తలదాచుకొన్న ఎలుక పేరు "హిరణ్యకుడు".

2. చూడాకర్ణుడు రోజూ తాను తిన్న పిదప మిగిలిన వంటకాలను భిక్షాపాత్రలో పెట్టి చిలుక కొయ్యకు తగిలించేవాడు. హిరణ్యకుడు చప్పుడు చేయకుండా వచ్చి, ఆ పదార్థాలను తిని వెళ్ళేవాడు. అది గమనించిన చూడాకర్ణుడు వీణాకర్ణుడనే మిత్రుని సూచన మేరకు హిరణ్యకుని కలుగునంతా తవ్వి అతనిని తరిమివేశాడు.

3. ఆహారం లభించకపోవడం చేత జవసత్త్వాలు కోల్పోయిన హిరణ్యకుడు ఇక అక్కడ నివసించరాదని నిశ్చయించుకున్నాడు. కానీ, లోభానికి లొంగిపోయి అక్కడే ఉండిపోయాడు. అది గమనించిన చూడాకర్ణుడు హిరణ్యకునిపై కఱ్ఱను విసిరినాడు. అదృష్టవశాత్తూ హిరణ్యకుడు ఆ దెబ్బను తప్పించుకొన్నాడు. లోభాన్ని విడిచిపెట్టి అడవులకు వెళ్ళి జీవించసాగాడు.

4. అక్కడ అతనికి లఘుపతనకుడు, మంథరకుడనే ఇరువురు స్నేహితులు లభించారు. "సజ్జన సాంగత్యం" వలన అతడు ఎంతో ప్రయోజనం పొంది ధన్యుడయ్యాడు.

5. "లోభమే నీ యొక్క దుస్థితికి కారణం" అనే విషయాన్ని మంథరుడు హిరణ్యకునికి తెలిపాడు. అతిగా సంపాదించాలనే కోరిక తగదని హితవు పలికాడు. సంపదను కోల్పోయి, అంతులేని తాపంతో ఉన్న అతని మనోవేదనను తన వచనామృత వర్షంతో చల్లార్చి తొలగించాడు. అతడిని ధన్యుడిని చేశాడు. సజ్జన సాంగత్యంతో ధన్యుడైన హిరణ్యకుని పూర్వ వృత్తాంతం ఇదియే.

**గమనిక: ఇలాంటి అంశాలు ఏవి వ్రాసిననూ మార్కులు ఇవ్వవలయును.**

**(లేదా)**

**"గోరంత దీపాలు" కథానికలోని వృద్ధుని స్వభావాన్ని, గొప్పదనాన్ని వివరించండి.**

జ. 1. "గోరంత దీపాలు" కథానికలో ప్రధానపాత్ర వృద్ధుడు. ఇతడు అనాధబాలుర జీవితాలలో వెలుగులు నింపిన దయామయుడు. "గోరంత దీపాల" వంటి అనాథబాలురను చేరదీసి, వారి జీవితాలను చక్కదిద్ది, విద్యాబుద్ధులు నేర్పించి, ప్రయోజకులను చేసి, వారి బ్రతుకుల్లో కొండంత వెలుగులు నింపిన సంస్కరణాభిలాషి.

2. రైలుపెట్టెలను తుడుస్తూ, అడుక్కొంటూ జీవితాలు గడుపుతున్న అనాథబాలురకు విద్యనేర్పడం అనే ప్రయోగం చేసి సత్ఫలితాలను సాధించిన మహామనీషి. ఎవరూ పట్టించుకోకపోతే అనాథ బాలుర జీవితాలు అంధకార బంధురమౌతాయని భావించిన మానవతావాది. చిన్న గుడిసెలో బుడ్డిదీపపు వెలుగులో వారికోసం ఒక విద్యాలయాన్ని నడిపి, క్రమేణా దానిని ఒక మహా విద్యాలయంగా తీర్చిదిద్దిన కార్యశీలి.

3. సేవాభావాన్ని సామాజిక బాధ్యతగా భావించి, సంఘసేవయే జీవిత పరమావధిగా తలచిన మానవతామూర్తి, నిస్స్వార్థ సేవాపరాయణుడు వృద్ధుడు.

4. లోకులు తనను ఎన్నిరకాలుగా ఆడిపోసుకొన్నా, అపనిందలు వేసినా బెదిరిపోని, లెక్కచేయని, బాధపడని స్థితప్రజ్ఞుడు వృద్ధుడు.

5. పేదపిల్లల కడుపు కొట్టకూడదనే ఆలోచనగల నిజాయితీపరుడు. పిల్లల పట్ల అమిత వాత్సల్యం చూపడంతోపాటు వారిని క్రమశిక్షణాయుతమైన మార్గంలో నడిపి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఆదర్శనీయుడు.

ఈ విధమైన మంచిగుణాలను కలిగిన, శాంతం, సహనం మూర్తీభవించిన ఉత్తముడైన వృద్ధుడి గొప్పతనం గురించి, అతని స్వభావం గురించి ఎన్నో అంశాలను పేర్కొనవచ్చును. ప్రేమ, అనురాగం, సేవ, ఆప్యాయతలు అతని వ్యక్తిత్వానికి ఆభరణాలు.

**గమనిక: ఇలాంటి విషయాలు ఏవి వ్రాసినా మార్కులు ఇవ్వవలెను.**

## పార్టు - బి

**III. భాషాంశాలు (పదజాలం - వ్యాకరణం)** **20 × 1/2= 10 మా.**

**క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగానున్న బ్రాకెట్లలో ఆ జవాబులు సూచించే అక్షరాన్ని వ్రాయండి.**

1. **B** - బరిణె
2. **C** - అబద్ధము
3. **A** - నేత్రము, కన్ను
4. **D** - వృక్షాలు
5. **C** - మిత్రుడు
6. **B** - ఇతడు, పట్టణం
7. **A** - మూషికం
8. **D** - గృహమును ధరించునది
9. **C** - బొట్టెడు
10. **B** - కుడ్యం
11. **B** - సత్ + జన

12. **C** – యడాగమసంధి

13. **A** – విశేషణోభయపద కర్మధారయ సమాసం

14. **D** – విద్యను అర్థించువాడు

15. **B** – శార్దూలము

16. **C** – కందము

17. **C** – ప్రాస

18. **D** – లాటానుప్రాసము

19. **B** – ఛేకానుప్రాసము

20. **C** – హనుమంతుడు సముద్రమును లంఘించెను. మహాత్ములకు సాధ్యంకానిది లేదు గదా !

........